
# సత్యవాక్కు

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

DECEMBER-2013

సంవత్సర చందా రూ.50/-

# నిర్యాణము

2013 నవంబరు 22వ తేదీ శుక్రవారం

అమెరికా కాలమాన ప్రకారము మద్యాహ్నం

12:30 గంటలకు

**బ్రదర్ చార్లెస్ ఎఫ్. స్కాట్**

**( Charles F. Scott)** గారు

తన స్వగృహమందు తన 93వ యేట ప్రభువు

నందు నిద్రించిరి.

ఆయన విడిచి వెళ్లిన భార్య కొరకు

కుటుంబ సభ్యులు కొరకు ప్రార్థించమనవి.

J.C. బెయిలీ గారి తరువాత భారత దేశములో

గొప్పగా సువార్త వ్యాప్తి కొరకు చార్లెస్ స్కాట్

గారు ఎంతగానో కృషిసల్పిరి.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**



*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 33 | డిశంబరు - 2013 | సంచిక - 5


## సత్యమును గ్రహించుకొనుట -2
### (Understanding the Truth -2)

దేవుని వాక్యమే సత్యమనియు, యేసుక్రీస్తు శరీరమును ధరించిన వాక్యమై యుండెననియు గతసారి మనము నేర్చుకొంటిమి. అంతేకాదు, సత్యవాక్యమైన లేఖనములను అనేకులు అపార్థము చేసికొనుట వలన క్రైస్తవలోకములో నేడు విభజనలున్నవని మనము గ్రహించి యుంటిమి. "మీరు నావాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయునని" యేసు చెప్పెను గనుక క్రైస్తవులు దేవుని వాక్యమైన సత్యమును తప్పక గ్రహించుకొనవలెను (యోహాను 8: 31,32). బైబిలును మనము అర్థము చేసికొనలేమని కొందరు అపోహపడు చుందురు గాని మీరు గ్రహించుకొనగలరు అని యేసు ఇక్కడ చెప్పుచున్నారు.

అయితే సత్యమును కొందరు ఎందు వలన అపార్థము చేసికొనుచున్నారు ? ఆయాకారణములను మనము తెలిసికొనిన యెడల వాటిని మనము నిర్మూలించే అవకాశమేర్పడునని నాయభిప్రాయము సరిగదా సత్యమును

గ్రహించుకొనిన యెడల పాపమునుండి స్వతంత్రులమగుదుమని యేసు చెప్పెను.

**లేఖనములను గూర్చిన అజ్ఞానము వలన అనేకులు లేఖనములను అపార్థము చేసికొనుచున్నారు.** క్రీస్తును గూర్చి లేఖనములలో ముందుగనే వ్రాయబడినను, అజ్ఞానము వలన యూదులు యేసును సిలువవేసి చంపిరి యని అపొ. పేతురు యూదులకు బోధించెను. "మీరు జీవాధిపతిని చంపితిరి గాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను; అందుకు మేము సాక్షులము...... సహోదరులారా, మీరును మీ అధికారులును తెలియక చేసితిరని నాకు తెలియును. అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను" అని అపొ.కా. 3:15-18లో అతడు బోధించెను.

ఏథెన్సు అను పట్టణమును సందర్శించుచు అపొ. పౌలు ఆ పట్టణపు ప్రజలు అజ్ఞానము వలన విగ్రహారాధికులై యున్నారని వారికి ప్రకటించెను. అయితే క్రీస్తును గూర్చిన సత్య సువార్తను వారికి బోధించుట ద్వారా అతడు వారి అజ్ఞానమును పారద్రోలెను. దేవుడు క్రీస్తు ద్వారా మనకనుగ్రహించిన ముక్తి మార్గమును గూర్చియు, క్రీస్తుసంఘమును గూర్చియు, సత్యారాధనను గూర్చియు ఇకమీదట మనము అజ్ఞానులుగా యుండుటకు ఆయన సహించరు. ఏలయనగా "ఆ అజ్ఞానకాలమును దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు" (అపొ.కా. 17:30). దేవుని వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగు కలుగును. అవి తెలివిలేని వారికి తెలివి కలిగించును (క్రీర్తన 119:130). క్రీస్తు సువార్త వెలుగువార్తయై యున్నది. అది అజ్ఞానమును పారద్రోలును. అనేకులు దేవుని వాక్యమును చదివి ధ్యానించుట లేనందున సత్యమును గ్రహించ లేక యున్నారు.

తరువాత, కొందరు తమ మనస్సులో ముందుగా ఏర్పరచుకొనిన అభిప్రాయములవలన (Preconceived ideas) సత్యమును గ్రహించుకొనలేక పోవుచున్నారు. ముందుగా ఏర్పరచుకొనిన అభిప్రాయముల వలన సత్యము మన హృదయములో ప్రవేశించుట కష్టము. ఉదాహరణకు మేము క్రీస్తు సంఘమునకు చెందిన వారమని చెప్పుచున్నప్పుడు, మీరు ఏ డినామినేషన్‌కు చెందినవారు ? అని అనేకులు మమ్మును ప్రశ్నింతురు. నీవు ఏదో ఒక డినామినేషన్‌కు చెందితే గాని క్రైస్తవుడవు కావు అని వారి యభిప్రాయము. బైబిలు

అయితే అట్లు బోధించుటలేదు. అది ఏ డినామినేషన్‌ను గూర్చియు గాక క్రీస్తు స్థాపించిన ఒకే ఒక్క సంఘమును గూర్చి బోధించు చున్నది. మరల, మీరు ప్రొటె స్టాంటులా? లేక కేథలిక్కులా? యని కొందరు మమ్మును అడుగుచుందురు. మేము ఏదియు కాదు, కేవలము క్రైస్తవులమేయని చెప్పగా వారు ఆశ్చర్య పడుచుందురు. బైబిలును చదివిన యెడల వారు ఆశ్చర్యపడనవుసరము లేదు. బైబిలు కేవలము క్రైస్తవులను గూర్చియే చెప్పుచున్నది గాని ప్రొటెస్టాం టులను గూర్చియు, కేథలిక్కులను గూర్చియు అది చెప్పుటలేదు. అయితే ఆయా శాఖలను గూర్చి కొందరు ముందుగా తమ హృదయములో ఏర్పరచుకొనిన యభిప్రాయముల వలన క్రైస్తవ్యమును గూర్చిన సూక్ష్మ సత్యము లను కూడ వారు గ్రహింపకుండ యున్నారు.

మారు మనస్సు పొందిన విశ్వాసి ఒకడు రక్షింపబడవలెనంటే అతడు బాప్తిస్మము పొందవలెనని యేసు బోధించెను. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును" అని మార్కు - 16:16లో ఆయన బోధించెను. అయితే రక్షింపబడుటకు బాప్తిస్మము అక్కరలేదని కొందరు ముందుగా తమ హృదయము లో ఏర్పరచుకొనిన యభిప్రాయముల వలన వారు సత్యమును గ్రహింప లేక పోవుచున్నారు. మనము యేసునందు విశ్వాసముంచగానే రక్షింపబడుదుము అని వారి యభిప్రాయము. అయితే విశ్వాసమొక్కటి మాత్రమే సరిపోదు అని దైవవేదము బోధించుచున్నది. "నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? .... ఆలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును... ప్రాణములేని శరీరము ఏలాగు మృతమో అలాగే క్రియలు లేని విశ్వాసము మృతము" అని భక్తుడైన యాకోబు పరిశుద్ధాత్మావేశము గలవాడై బోధించెను (యాకోబు 2:14-26).

రక్షింపబడుటకు ఒకడు బాప్తిస్మము పొందుట అవుసరమని లేఖనములు బోధించుచున్నవి. అది సత్యము. లేఖనములనే వినుడి: "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (మార్కు 16:16). "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపో.కా. 2:38). "గనుక నీవు తడవు చేయుట ఎందుకు?

లేచి ఆయన నామమును బట్టి ప్రార్ధన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసికొనుము" (అపో.కా. 22:16). "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుటకాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21). రక్షింపబడుటకు బాప్తిస్మము అవుసరమని బోధించు అనేక వాక్యములలో ఇవి కొన్ని మాత్రమే. బాప్తిస్మమును గూర్చిన సత్యము ను నీ హృదయములో ప్రవేశింపనిమ్ము. నీవు ముందుగా ఏర్పరచుకొనిన యభిప్రాయములు లేఖనములకు విరుద్ధముగా యున్న యెడల లేఖనములనంగీకరించుము. వాటికి విధేయుడవై రక్షింపబడుము.

దురభిమాన ద్వేషము వలన అనేకులు లేఖనములలోని సత్యమును గ్రహించుకొనలేక పోవుచున్నారు. సంఘమును గూర్చిన సత్యమును, క్రొత్త నిబంధన క్రైస్తవ్య పునరుద్ధరణ బోధింపబడుచుండగా అనేకులు సత్యమునకు లోబడుచున్నారు. మరికొందరయితే దురభిమాన ద్వేషము వలన సత్యమును ఎదురాడుచున్నారు. క్రీస్తును గూర్చియు, ఆయన సంఘమును గూర్చియు సత్యమును ఎరుగక, దురభిమాన ద్వేషము గలవాడై పౌలు క్రైస్తవులను హింసించెను. అతని సాక్ష్యమును వినుడి : " నజరేయుడైన యేసునామమునకు విరోధముగా అనేక కార్యములు చేయవలెనని నేనను కొంటిని; యెరూషలేములో నేనాలాగు చేసితిని. నేను ప్రధాన యాజకుల వలన అధికారము పొంది, పరిశుద్ధులను అనేకులను చెరసాలలో వేసి, వారిని చంపినప్పుడు సమ్మతించితిని; అనేక పర్యాయములు సమాజ మందిరములన్నిటిలో వారిని దండించి వారు దేవదూషణ చేయునట్లు బలవంత పెట్ట చూచితిని. మరియు వారి మీద మిక్కిలి క్రోధము గలవాడనై యితర పట్టణములకును వెళ్ళి వారిని హింసించుచుంటిని" (అపో.కా. 26:10-12). ఇదంతయు సౌలు ఎందుకు చేసెను? కేవలము దురభిమాన ద్వేషము వలన. అయితే అతడు సత్యమును గ్రహించగానే తన తప్పును గూర్చి మారుమనస్సు పొంది, క్రైస్తవుడై క్రీస్తుకొరకు శ్రమపడెను.

సత్యమును గూర్చి మనము ద్వేషము కలిగియుండుట తగదు. యోగ్యమైన మంచి మనస్సుతో మనము సత్యమును వెదకిన యెడల తప్పక సత్యమును కనుగొనగలము. మీరు లేఖనములను పరిశోధించుడి. లేఖనములకు వ్యతిరేకముగా మీరు చేయుచున్న సమస్తమును పరిత్యజిం

చుడి. క్రీస్తును ఆయన సంఘము ద్వారా ఘొలువలె ఘనపరచుడి.

కొందరు బైబిలును చదువు నప్పుడు వారి అబద్ధ సిద్ధాంతములను దాని ద్వారా నిరూపించుట కొరకు చదువుదురు. అట్టివారిలో సత్యము ప్రవేశించుట కష్టము. మనము నమ్మిన దానిని బైబిలు ద్వారా నిరూపించుటకు ప్రయత్నము చేయుటకంటె, బైబిలు బోధించు దానిని మనము నమ్ముట మంచిది. బైబిలు బోధించని సంగతులను గూర్చి నేటి మానవులు విభజింపబడి యున్నారు గాని బైబిలు బోధించు సంగతులపై కాదని మనము గ్రహించ వలెను.

నీవు సత్యమును గ్రహించితివా? అయితే తడవు చేయుట యెందుకు? క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొంది ఈనాడే నీ పాపములను కడిగివేసికొనుము. వచ్చేపాఠములో సత్యవాక్యమును సులభముగా అర్థము చేసికొనుటఎట్లో తెలిసికొందము .

## ద్రాక్షతోటలో పనివారు ఉపమానము
## (The Parable of the Labourers in the Vineyard)
### మత్తయి 20:1-16

**పరిచయము:**

మత్తయి 20:1-16లో చెప్పబడిన సందర్భము దానికి ముందు యేసు యితరులతో చేసిన రెండు సంభాషణలతో ముడిపడియున్నది. మొదటి సంభాషణ మత్తయి 19:16-22లో రికార్డు చేయబడియున్నది. అక్కడ ధనవంతుడైన యౌవ్వనుడొకడు వచ్చి నిత్యజీవమునకు వారసుడనగుటకు యేమిచేయాలని యేసునడుగుతాడు. అతడు పాతనిబంధన లోని అజ్ఞలను పాటించుచున్నను, తనకుకలిగిన వన్నీ అమ్మి బీదలకియ్యా లని యేసు చెప్పినప్పుడు దు:ఖముతో తిరిగి వెళ్ళిపోయాడు.

అందువలన యేసు ధనము వలన కలుగు అపాయమును గూర్చి తన శిష్యులను హెచ్చరించారు (మత్తయి 19:23-26). ఆయన బోధవలన వారు గజిబిజి అయ్యారని అపొస్తలులు అంగీకరించారు. పై సందర్భములన్నీ పురస్కరించుకొని "పేతురు-ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడిం చితిమి గనుక మాకేమి దొరుకును?" అని యేసును ప్రశ్నించాడు.

ధనవంతుడైన యువకుడు సమస్తాన్ని విడిచిపెట్టుటకు నిరాకరిం చాడు గాని అపొస్తలులైతే సమస్తాన్ని, తమ జీవనోపాధిని విడిచి పెట్టేసారు (మత్తయి 4:18-22; 9:9). బహుశ పేతురు ధనవంతులకు బీదలకు యున్న

తారతమ్యాన్ని గర్వంతో చూపించ దలచాడు. తాను మిగతా అపొస్తలులు కూడ బీదలేయని అతని ఉద్దేశ్యం. కొన్ని సంవత్సరాల తరువాత కొరింథీ సంఘస్థులు ఒకరితో ఒకరు పోల్చుకొనకూడదని పౌలు హెచ్చరించాడు: "తమ్మును తామే మెచ్చుకొను కొందరితో జతపరచు కొనుటకైనను, వారితో సరిచూచుకొనుటకైనను మేము తెగింపజాలము గాని వారు తమలోనే యొకరిని బట్టి యొకరు ఎన్నిక చేసికొని యొకరితో నొకరు సరిచూచుకొనుచున్నందున గ్రహింపు లేక యున్నారు" (2 కొరింథీ 10:12). పరిసయ్యుడొకడు సుంకరితో పోల్చుకొనుచు తన గొప్పను దేవునికి చెప్పుకొనుట యేసు గమనించారు (లూకా 18:9-14). తన్నుతాను తగ్గించుకొనిన సుంకరిని ఆయన శ్లాఘించారు, పరిసయ్యుని నిందించారు.

యేసుమాటలను వినిన తరువాత పేతురు చెప్పినమాటలు ఆమోదయోగ్యముకాని అతని స్వభావమును తెలియజేయుచున్నది. అజ్ఞానము వలన ఒక్కోసారి మనము కూడ అట్లడుగుట జరుగును. తాను చేసిన త్యాగమువలన పేతురు, మిగతా అపొస్తలులు కూడ ఏదో ఒక బహుమతికి అర్హులమని పేతురు తలంచి యుండవచ్చును.

అదే సమయానికి యాకోబు, యోహానులు రాజ్యములో ప్రముఖ స్థానము కొరకు అభ్యర్థించారు (మత్తయి 20:20-28; మార్కు 10:35-45). అపొస్తలులు కూడ ప్రభువు రాజ్యములో ప్రాముఖ్యతను కాంక్షించారు (మార్కు 9:33-37). తగ్గించుకొను విషయంలో చిన్నబిడ్డలవలె యుండాలని బోధిస్తూ యేసు ఒక బిడ్డను వారికి మాదిరిగా చూపించారు (లూకా 9:46-48).

పేతురును, అపొస్తలులును ప్రదర్శించిన తత్వము ప్రమాదకరమైనది. అది సులభముగా అసంతృప్తికి దారి తీయును. త్యాగము చేయువారు దేని కొరకైతే త్యాగము చేయుచున్నారో, అది వారు చెల్లించు మూల్యము కంటె గొప్పదై యున్నట్లు తెలిసికొనగోరుదురు. యాకోబు, యోహానులు ప్రతిపాదించినట్లు భౌతిక సంబంధమైన ఇహలోక రాజ్యములో ముఖ్యస్థానములే అపొస్తలుల యొక్క బహుమతి నిత్యజీవమై యుండునా? యితరుల త్యాగము కంటె అపొస్తలుల త్యాగము శ్రేష్ఠమైనదగునా? వారి పరిస్థితిని బాగుగా ఎరిగినవాడై పేతురు ఆ ప్రశ్నను అడిగెను. నిజానికి ఒక జీతగాని ఆత్మగలిగి ఆ ప్రశ్నవేయబడెను. గాని అట్టి జీతగాని ఆత్మను ఖండించడానికే యేసు ఆ ఉపమానము చెప్పెను.

**ఉపమానము :**

"ఏలయనగా పరలోక రాజ్యము ఒక ఇంటి యజమానుని పోలియున్నది. అతడు తన ద్రాక్షతోటలో పనివారిని కూలిపెట్టుకొనుటకు ప్రొద్దున బయలుదేరి దినమునకు ఒక దేనారము చొప్పున తన పనివారితో ఒడబడి, తన ద్రాక్షతోటలోనికి వారిని పంపెను" (మత్తయి 20:1-2).

యిది రాజ్యమును గూర్చిన వారి యొక ఉపమానము. ముఖ్యముగా అపొస్తలులనుద్దేశించి అది చెప్పబడెను. ఈ ఉపమానములోని వ్యక్తులందరిని గూర్చి మొదటి వచనములోనే చెప్ప బడెను. మానవావతారియైన యేసుక్రీస్తు గృహ యజమానివలె యున్నారు. ద్రాక్ష తోటలో పనిచేయువారు క్రైస్తవులు. గృహ యజమాని యొక్క ద్రాక్షతోట సంఘము.

ఒక గృహ యజమాని తన సంపదను అభివృద్ధిచేసికొనుటలో నిమగ్నుడై యుండును. అతడు తన సమస్తాధికారముతో కుటుంబ వ్యాపారమును అభివృద్ధి చేయదలచును. గృహయజమానియే వ్యక్తిగతముగా ద్రాక్షతోటలో పనివారిని నియమించుట గమనించదగినది. తద్వారా వారిపై తన్నుతానే పర్యవేక్షకునిగా నియమించు కొనెను. తెల్లవారకముందే పనివారిని నియమించుట కొరకు అతడు ఆరంభించి యుండెను.

అతడు నియమించిన మొదటి పనివారితో నోటిమాటతో ఒప్పందము కుదుర్చుకొనెను. దినమునకు ఒక దేనారము చొప్పున వారును పనిచేయు టకు ఒప్పుకొనిరి. దేనారమనగా రోమా ప్రభుత్వపు ఒక వెండినాణెము. అది సైనికునికి ఒక రోజునకిచ్చేజీతము, లేదా పనివానికి రోజుకు యిచ్చేకూలీ అని చెప్పుకొనవచ్చును. దైనికపని వారు మాత్రమే తమ కూలీ బేరమాడే వారు.

"తరువాత అతడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్ళి సంతవీధిలో ఊరక నిలిచియున్న మరికొందరిని చూచి మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్లుడి. యేమిన్యాయమో అది మీకిత్తు నని వారితో చెప్పగా వారును వెళ్లిరి. దాదాపు పండ్రెండు గంటలకును, మూడు గంటలకును అతడు మరల వెళ్లి అలాగే చేసెను. తిరిగి దాదాపు అయిదు గంటలకును అతడు మరల వెళ్లి అలాగే చేసెను. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్లి మరికొందరు నిలిచియుండగా చూచి ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరక నిలిచి యున్నారని వారిని అడుగగా వారు ఎవడును మమ్మును కూలికి పెట్టుకొన లేదనిరి. అందుకతడు మీరును నాద్రాక్ష తోటలోనికి వెళ్ళుడనెను" (మత్తయి

ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగానేమిఇయ్య గలడు?" (మత్తయి 16:26). ఈలోక మంతయు సంపాదించుకొనుట లాభదాయకముగా యుండినను అది అతని ఆత్మకంటే యేమీ ప్రాముఖ్యము కాదు. యిది చాలప్రాముఖ్యము. నీ ఆత్మ కంటే విలువైనదియేదీ లేదు. విచారంయేమంటే, అనేకులు తమ ఆత్మ యొక్క విలువను ఎరుగరు. ప్రజలు తమ ఆత్మను తరుచు నిర్లక్ష్యము చేయుదురు. బైబిలు ఇట్లు చెప్పుచున్నది : "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము ? అట్టిరక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియలచేతను మహాత్కార్యములచేతను నానావిధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుటచేతను వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినిన వారిచేత మనకు దృఢపరచబడెను" (హెబ్రీ2:2-4). తరువాత అనేకులు వారి ఆత్మ రక్షించబడెనో లేదో నిర్ధారించుకోరు. వారు ఏదో ఒక బోధకుని, ఉపదేశకుని మాటలు వింటారు. బైబిలుతో వారి మాటలను సరిచూడరు. రక్షణను గూర్చి నీవు నిజముగా తెలిసికోవచ్చునను అంశమును ఈపాఠములో మనం గమనించుదాము.

**రక్షణ యొక్క ఆవశ్యకత :**

ఈలోకంలో మనం జన్మించినప్పుడు పాపములేనివారము. పాపమును వారసత్వము వలన పొందము. ప్రవక్తయైన యెహెజ్కేలు ద్వారా దేవుడిట్లు సెలవిచ్చారు : "పాపము చేయువాడే మరణము నొందును; తండ్రి యొక్క దోషశిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రి మోయడు. నీతిపరుని నీతి అనీతి పరునికే చెందును. దుష్టుని దుష్టత్వము అదుష్టునికే చెందును" (యెహెజ్కే 18:20). యేసు తన రాజ్యములో ప్రవేశించువారిని చిన్న బిడ్డలతో పోల్చారు.

"అకాలమున శిష్యులు యేసు నొద్దకు వచ్చి పరలోక రాజ్యములో ఎవడు గొప్ప వాడని అడుగగా ఆయన యొక చిన్నబిడ్డను తన యొద్దకు పిలిచి వారిమధ్యను నిలువ బెట్టి యిట్లనెను మీరు మార్పు నొంది బిడ్డలవంటివారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈబిడ్డవలె తన్నుతాను తగ్గించుకొను వాడెవడోవాడే పరలోకములో గొప్ప వాడు" (మత్తయి 18:1-4). మరల ఆత్మీయముగా బిడ్డలు పవిత్రులే

మొదట సువార్త వినిరి (రోమా 1:16; అపొ.కా. 13:46-48). గాని ఒక జాతిగా యూదులు యితరులను గూర్చియు క్రీస్తుద్వారా దేవుడనుగ్రహించిన కృపా రక్షణను గూర్చియు దోషపూరిత స్వభావమును కలిగి యుండిరి.

**ముగింపు :**

దేవుని ద్రాక్షతోటలో నేడున్న పని వారు గృహయజమానియగు క్రీస్తు అధికారమును సవాలు చేయకూడదు. ఆయన ద్రాక్షతోటలో పనిచేయుమని అహ్వానము వచ్చినవెంటనే దానిని మనం అంగీకరించాలి. క్రీస్తు ద్రాక్షతోటకు వెలుపలయున్నదేదయినను నిష్ప్రయోజనమే. ఆయన ద్రాక్షతోటలో పనిచేసిన వారికే యేసు జీతమిచ్చును. ఆయన తోటకు ప్రక్కనున్న వాటిలో పనిచేసినా ఆయన ఒప్పుకొనరు, అంగీకరించరు. మానవునికున్న అర్హత కంటే, అతని ఊహల కంటే దేవుని కృప ఎంతో విస్తారమైనది. మన పొరుగు వారిని గూర్చి గాని, దేవుని కృపను గూర్చి గాని సరియైన అవగాహన లేకపోతే, ఆయన రాజ్యములో మనము నిష్ప్రయోజకులమవుదుము. చివరకు నిత్య బహుమానమును కోల్పోవుదుము.

– లూయిస్ రష్మోర్

## రక్షణను గూర్చి నీవు నిజముగా తెలిసినవచ్చును
## (You can be sure about Salvation)

" నీవే నిత్యజీవపు మాటలు గలవాడవు; నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగి యున్నామని (పేతురు) ఆయనతో చెప్పెను" (యోహాను 6:68-69).

ఒకడు నిజముగా విశ్వసించి తెలిసికొన వలసిన విషయాల్లో రక్షణ కంటే ప్రాముఖ్యమైనది మరొకటి లేదు, మానవునికొక అత్మయున్నది. అతని శరీరము మరణించినను ఆత్మ మాత్రము పరలోకములో గాని నరకములో గాని నిత్యము ఉనికికలిగి యుండును. అతడు రక్షింపబడెనోలేదోయను దానిపై అతడు నిత్యత్వమును ఎక్కడ గడుపునో ఆధారపడి యుండును. "రక్షణపొందుటకు నేనేమి చేయ వలెను?" అను ప్రశ్నకు అతడెట్లు జవాబిచ్చెనోయను దానిపై అతని నిత్యగమ్యము నిర్ధారించబడును.

మానవుని అత్మ యొక్క ప్రాముఖ్యతను యేసు ఇట్లు వక్కాణించారు: "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును (ఆత్మను) పోగొట్టుకంటే అతనికేమి

20:37).

గృహ యజమాని 9 గంటలకు, 12 గంటలకు 3 గంటలకు వెళ్లి తన ద్రాక్షతోటలో పనిచేయుటకు పనివారిని పంపెను వీరిలో ప్రతి పనివానితోను అతడు నోటిమాటతో జీతముకైన ఒప్పందము కుదుర్చుకొనెను. ప్రతివాడు దానికి ఒప్పుకొనెను. మీరు నాద్రాక్షతోటలోనికి వెళ్లుడి యేది న్యాయమో అది మీకిత్తునని" అతడు చెప్పెను (మత్తయి 20:4).

పనివారు ద్రాక్షతోటలో ప్రవేశించిన వివిధ సమయములు, ఆత్మలు ఆయాసమయములలో మార్పుజెందిన సమయాన్ని సూచించును. సంతవీధి ఈలోకము. సంతవీధిలో ఊరకనేయున్న పనివారు రక్షింపబడనివారు. ద్రాక్షతోటలో పనిచేయువారు క్రైస్తవులు. ఎంత కష్టపడి పనిచేయువాడైనా యజమాని తోటలోగాక వేరొకచోట పనిచేసినయెడల అతనికి యేమీ లభించదు (మత్తయి 7:21-23). ఈ ఉపమానములో యజమానుడు తనకు కనబడిన వారందరినీ పనికొరకు నియమించాడు. ఎవడును ఆయనకు పనిచేయుటకు నిరాకరించలేదు.

"సాయంకాలమైనప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన గృహనిర్వాహకుని చూచి - పనివారిని పిలిచి చివరవచ్చిన వాని మొదలు కొని మొదట వచ్చినవారి వరకు కూలి ఇమ్మని చెప్పెను. దాదాపు అయిదుగంటలకు కూలికి కుదిరిన వారు వచ్చి ఒక్కొక్క దేనారము చొప్పున తీసికొనిరి. మొదటివారు వచ్చి తమకు ఎక్కువ దొరకుననుకొనిరి గాని వారికిని ఒక్కొక్క దేనారము చొప్పుననే దొరికెను" (మత్తయి 20:8-10).

ఆరుగంటల తరువాత కూలివారు జీతము పుచ్చుకొనుటకు వచ్చిరి. తన పంటను కోసిన వారికి కూలి ఇయ్యకుండాయున్న అక్రమ యజమాని వలె గాక (యాకోబు 5:1-4), ఈ యజమానుడు తనకు పనిచేసిన వారికి పూర్ణముగా జీతము యిచ్చెను. మోషే ధర్మశాస్త్రము కూడ అట్లు చెప్పుచున్నది (లేవీ 19:13; ద్వితీ 24:15). ఇక్కడ జీతము, లేక కూలీ రక్షణకు సాదృశ్యముగా యున్నది.

8-10 వచనములు పనివారికి జీతము ఇచ్చుటను చెప్పుచున్నది. వేర్వేరు సమయాలలో పనికికుదిరినా, ప్రతిపనివానికి ఒకేరకమైన జీతము ఇయ్యబడెను. మొదట కూలికి ఒడబడిన వారితో చేసికొనిన ఒప్పందము ప్రకారము యజమానుడు వారికి జీతమిచ్చెను. అదే రీతిగా మిగతా వారితో కూడ అతడట్లు చేసెను. యజమానుడు దాతృత్వము గలవాడు గనుక ఆఖరున వచ్చిన వారికి కూడ ఒక్కొక్క దేనారము చొప్పున యిచ్చెను. యిది వారు

పూర్వ కంగానే పిలిచాడు. అతనికి తన క్రియను వివరించాడు. 1) అతనితో చేసుకొన్న ఒడంబడికను న్యాయముగానే నెరవేర్చాడు. 2) వారు చేసుకొన్న ఒప్పందములో వారు కూడ సంతృప్తినిజెంది యుండాలి. 3) గృహయజమాని తన సొమ్మును తన యిష్టము వచ్చినట్లు ఇచ్చుటకు హక్కు కలిగియున్నాడు. 4) తాను అన్యాయస్థుడను కానని నిర్ధారించాడు 5) అసూయ, లోభత్వము యజమానిపై విసరిన సణుగుల కాధారము.

"ఆప్రకారమే కడపటివారు మొదటివారగుదురు. మొదటివారు కడపటివారగుదురు" (మత్తయి 20:16).

ఉపమాన రీతిగా బోధించిన తరువాత యేసుదానిని అపొస్తలులకు వర్తింపజేస్తూ ముగించారు. మత్తయి 20:16 ద్వారా యేసు పేతురడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. "మొదటివారు అనేకులు కడపటి వారగుదురు, కడపటి వారు మొదటి వారగుదురు" (మత్తయి 19:30).

ఇక్కడ నేర్చుకొనవలసిన పాఠం యేమంటే ముఖ్యపనివారుగా కనబడేవారు, క్రియలవలన గాక కృపయను బహుమానమును మరచిన యెడల వారు సాధించిన దానిని కోల్పోవుదురు. దేవుని కృపను పొందుటకు దేవుని రాజ్యములో సీనియారిటీ ఆధారము కానేకాదు. దేవుని పనివానిగా గతంలో ఉపయోగపడినను పాపము వలన పనికిమాలినవాడగును (యెహెజ్కేలు 3:17-21). పాపము చేసిన దేవుని బిడ్డలు మారుమనస్సు పొందని యెడల జీవ గ్రంథమునుండి దేవుడు వారి పేరులు తుడిచివేయును (ప్రక 3:5; 22:19; నిర్గమ 32:33).

ఈ ఉపమానము ద్వారా యేసు అపొస్తలుల స్వభావములో యున్న దోషమును గూర్చి వారిని హెచ్చరించారు. వారు పొరుగువారిని గూర్చి మానవుల యెడల దేవుని కృపను గూర్చి ఇంకా తెలిసికొనవలసి యున్నది. తన కృప వలన అర్హులు కాకపోయినను ఆయన శిష్యులకు కావలసినది దేవుడు అనుగ్రహించుచున్నారు. 12 గంటలకు, 3 గంటలకు, 5 గంటలకు వచ్చిన వారికి ఆయన కృపవలన అనుగ్రహించారు. కొందరు వ్యక్తిగతముగా ఎక్కువ కష్టపడినా, యితరుల యెడలవారి స్వభావము మెరుగవ్వాలి.

సువార్త యుగములో మొదటివారు, కడపటివారి యొక్క సంబంధములు వర్తించబడ్డాయి. మొదటివారగు యూదులకు సువార్తముందు అందించబడినది లోబడిన వారు. యూదులు అన్యులు కలిసి సహజీవనము చేయుచోట్ల కూడా, యూదులే

యనుచు బైబిలు ఈ ఉదాహరణనిచ్చు చున్నది. "కొందరు చిన్నపిల్లలను ఆయన యొద్దకు తీసికొనివచ్చిరి. ఆయన శిష్యులు తీసికొనివచ్చిన వారిని గద్దింపగా యేసు -చిన్నపిల్లలను ఆటంకపరచక వారిని నాయొద్దకు రానియ్యుడి; పరలోక రాజ్యము ఈలాటి వారిదని చెప్పెను" (మత్తయి 19:13-14). చిన్న పిల్లలు పాపముగలవారైతే, యేసు అట్టివారిదే పరలోక రాజ్యమనకపోవును ! ప్రజలు పాపము చేసిన తరువాత పాపులవుదురు, రక్షణ వారికవుసరము. అయితే పాపమనగా నేమిటి? మనం పాపులమెట్ల వుదుము? "పాపము చేయు ప్రతి వాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము" అని దేవుడు చెప్పుచున్నారు (1 యోహాను 3:4). ఆజ్ఞను అతిక్రమిం చుట పాపము. అది దేవుడేర్పాటు చేసిన సరిహద్దులను మీరుటయగును. మరల సకలదుర్నీతియు పాపమని నిర్వచింప బడినది. "సకల దుర్నీతియు పాపము; అయితే మరణ కరము కాని పాపము కలదు" (1 యోహాను 5:17). దుర్నీతి అనగా సరియైనది చేయక, అక్రమమైనది చేయుట. మరల "మేలైనదిచేయనెరి గియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" అని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 4:17). దేవుని నిర్వచన ప్రకారము పాపము వారసత్వము వలన గాక, ఒకడు చేయవలసినది చేయక పోవుట, లేక చేయకూడనిది చేయుట వలన పాపము కలుగును. అది వ్యక్తి గతము.

మనందరం ఏదో విధముగా పాపము చేసినవారమేయని బైబిలు బోధించుచున్నది. మనం దేవుని ఆజ్ఞను అతిక్రమించాము లేదా చేయవలసినది చేయకున్నాము. తద్వారా పాపులము. అందువలన అందరము పాపులమే. యేసుప్రభువు మన పాపముల పరిహారార్ధ ముగా ఈలోకమునకు రావలసిన ఆవశ్యకతను గూర్చి రోమీయులకు వ్రాయబడిన పత్రిక తెలియజేయు చున్నది. ఒకటి, రెండు అధ్యాయాల్లో యూదులు, అన్యజనులు అందరు పాపముచేసినవారేనని చూపిస్తు, పౌలు ఇట్లు వ్రాసాడు : "అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23).

శుభవార్త యేమంటే పాపము లను పరిహరించుటకు యేసు ఈలోకము నకు వచ్చారు. యోహాను యేసు తన వద్దకు వచ్చుట చూచి. "ఇదిగో లోక పాపములను మోసికొని పోవు దేవుని గొర్రెపిల్లయని" ప్రకటించాడు (యోహాను

సణుగుకొనుటకు కారణమాయెను.

"వారది తీసికొని చివరవచ్చిన వీరు ఒక్కగంట మాత్రమే పనిచేసినను, పగలంతయు కష్టపడి యెంత బాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే అని ఆయింటి యజమానుని మీద సణుగుకొనిరి. అందుకతడు వారితో ఒకనిచూచి–స్నేహితుడా నేను నీకు అన్యాయము చేయలేదే; నీవు నాయొద్ద ఒక దేనారమునకు ఒడబడ లేదా? నీసొమ్ము నీవు తీసికొని పొమ్ము" అనెను (మత్తయి 20:11–13).

గృహ యజమాని యొక్క దాతృత్వాన్ని చూచి ముందువచ్చిన పని వారు సణుగుకొనిరి. వారు చేసికొనిన ఒప్పందమును బట్టి ముందు సంతుష్టి గానే యుండిరి. గాని ఇప్పుడైతే ఆ ఒప్పందమును బట్టి వారు గృహ యజమానుని ద్వేషించిరి. ఈ అసమాన చెల్లింపులు అన్యాయముకాదు గాని అవి యజమాని యొక్క కృప ధాతృత్వమునకు సూచన.

యితరులతోను, వారి సంపాదన తోను పోల్చుకొనుటలో భ్రష్టత్వమునకు నాందియగును. సణుకొనుచున్న వారికి కీడు చేయబడలేదు. వారు అసూయతో నిండినవారు. యితరక్రైస్తవులు అనుభ వించు దీవెనలను గూర్చి మిగతా క్రైస్తవులు అసూయపడుట మంచిది కాదు. రక్షణ అందరకీ కలిగిన దీవెన (యూదా :3). క్రైస్తవులను ఘనపరచుట ఒక దీవెన.

సణుగుకొనుచున్న వారిలో ఒకని చూచి ఆగృహయజమానుడు."స్నేహితుడా నేను నీకు అన్యాయము చేయలేదే; నీవు నా యొద్ద ఒక దేనారమునకు ఒడబడ లేదా? నీవు నీ సొమ్ము తీసికొనిపొమ్ము; నీకిచ్చినట్టే కడపట వచ్చిన వీరికిచ్చుటకును నాకిష్టమైనది. నాకిష్టముచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా? నేను మంచివాడనైనందుకు నీకు కడుపు మంటగా యున్నదా? అని చెప్పెను" (మత్తయి 20:13–15).

ఈయజమానుడు తనకున్న సహజ హక్కును అధికారమును వినియోగించెను. దేవునిలో యున్న న్యాయము, సర్వాధి కారము. సార్వభౌమత్వము, కృప మొ॥నవి ఈ ఉపమానములో మనకు వ్యక్తమగు చున్నవి.

ద్రాక్షతోట యజమానివలె (మత్త 20:15), తన సొంత వ్యవహారాలలో తన యిష్టమొచ్చినట్లు చేసుకునే సార్వభౌమ హక్కును ఆయన ఉద్ఘాటించారు. ఈ సార్వభౌమత్వము ఆయన కృపన్యాయము లకు భిన్నముగా వినియోగించబడదు. గృహ యజమానుడు సణుగుకొనుచున్న ఒకనితో సంబోధించాడు. అతనితో విభేధిస్తున్న వానిని యజమానుడు మర్యాద

1:29). దేవుడు పాపమును ఉపేక్షించుటకాదు, గాని ఆయన దానిని క్షమించును, పరిహరించును. దేవుడు యథార్థవంతుడు అనగా ఆయన ఆజ్ఞల అతిక్ర మణను ఉపేక్షించడు. శిక్షవిధిస్తాడు. న్యాయాధిపతులు అక్రమము చేసిన వారిని శిక్షించకపోతే మనం వారిని గౌరవించముగదా. దేవుడు యదార్థవంతుడే అయినను ఆయన మనలను నీతిమంతులుగా చేయువాడు. పౌలు ఇట్లు వ్రాసాడు : "కాబట్టి నమ్ము వారు ఆయన కృప చేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతి మంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తు యేసునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనుబరచు నిమిత్తము తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్పువాడునై యుండుటకు ఆయన ఇలాగుచేసెను" (రోమా 3:24-26).

దేవుడు మన రక్షణను కోరుచున్నారు. మనుష్యులందరు రక్షింపబడి సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము కలిగియుండాలని ఆయన కోరుచున్నారు (1 తిమో 2:4). మనము రక్షింపబడు నిమిత్తము యేసును దేవుడు ఈలోకమునకు పంపెను. "దేవుడు లోకమునెంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచువాడెవడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను గ్రహించెను" (యోహాను 3:16).

**మనమెట్లు రక్షింపబడుదుము ?**

మనం రక్షింపబడాలంటే అటు దేవుని పక్షము ఇటు మన పక్షము ప్రయత్నించాలి. దేవుని పక్షములో ఆయన దయ, కృప ప్రేమ, దీర్ఘ శాంతము, యేసు యొక్క బలి దానము మొ॥నవి ఇమిడి యున్నాయి. ఈ దైవ లక్షణాలు లేకుండా మనం రక్షింపబడలేము. అయితే మానవుని పక్షముగా కూడ కొన్ని ఉన్నాయి. రక్షింపబడడానికి మనం యేమీ చేయనక్కరలేకపోతే అందరు రక్షింపబడుదురు. అయితే రక్షణ కొరకు మనము చేయవలసినవి కొన్ని యున్నాయని యేసు చెప్పుచున్నారు. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకములో చేరడుగాని పరలోకమందున్న నాతండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించునని" ఆయన చెప్పారు (మత్త 7:21). పరలోక

రాజ్యములో ఎవరు ప్రవేశిస్తారని చెప్పారు?". అయితే రక్షణ పొందడానికి మనం యేమిచేయాలి?

మొదటిగా మనం దేవుని వాక్యము ను వినాలి, "కాగా వినుట వలన విశ్వాస ము కలుగును, వినుట క్రీస్తు వాక్యము వలన కలుగును"యని పౌలు రోమా 10:17లో చెప్పాడు. దేవుని వాక్యము వినుట వలన విశ్వాసము కలుగును, గాని పరిశుద్ధాత్మ ప్రక్రియవలన గాని, ఇంకేదో వింత అనుభూతి వలనగాని కలుగదు. వినుట ద్వారాను, నేర్చుకొనుట ద్వారాను దేవుని యొద్దకు ఆకర్షింపబడుదుము. యేసు ఇట్లు చెప్పారు: "నన్నుపంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నాయొద్దకు రాలేడు; అంత్యదినమున నేను వానిని లేపుదును, వారందరును దేవుని చేతబోధింపబడుదురు అని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడి యున్నది గనుక తండ్రి వలన విని నేర్చుకొనిన ప్రతివాడును నాయొద్దకు వచ్చును" (యోహాను 6:44-45). ఒకడు రక్షింపబడాలంటే యేసుప్రభువునందు విశ్వాసముంచ వలెను. "కాగా మీపాపములలోనే యుండి చనిపోవుదురని మీతో చెప్పితిని, నేను ఆయననని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనేయుండి చనిపోవుదురని యేసు వారితో చెప్పెను" (యోహాను 8:24).

తదుపరి ఒకడు తన పాపముల విషయమై మారుమనస్సుపొందని యెడల మీరందరు ఆలాగే నశింతురు" (లూకా 13:3). "ఆ అజ్ఞానకాలము లను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలె నని ఆయన మనుష్యులకు ఆజ్ఞాపించు చున్నాడు" (అపో.కా. 17:30). మారు మనస్సు అనగా హృదయ మార్పు. తద్వారా జీవితములో మార్పు సంభ వించును.

ఒకడు రక్షింపబడవలెనంటే యేసే ప్రభువని, దేవుని కుమారుడని మనుష్యుల యెదుట మనం ఒప్పు కొనాలని కూడ దేవుడు చెప్పారు. "ఏలయనగా నీతి కలుగునట్లు నోటితో ఒప్పుకొనును" (రోమా 10:10). అపో.కా. 8:37లో దీని ఉదహరణ మనము చూడగలము. "ఫిలిప్పు నీపూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తరమిచ్చెను" (అపో.కా. 8:37).

చివరిగా ఒకని రక్షణలోనికి, క్రీస్తులోనికి ప్రవేశింపజేయునది

బాప్తిస్మము. యెరూషలేము పట్టణములో యేసును సిలువ వేసిన ప్రజలకు మొట్ట మొదటిగా సువార్త ప్రకటింపబడగా వారు తమ పాపమును గ్రహించుకొనిరి. వారు"సహోదరులారా, మేమేమిచేతుమని" అడిగారు. పరిశుద్ధాత్మ ప్రేరణతో పేతురు వారితో, "మీరు మారు మనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు" అని జవాబిచ్చెను (అపొ.కా. 2:38). యేసునందు విశ్వాస ముంచిన మీరు మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందవలెనని చెప్పబడెను. ఎందుకు? తమ పాపములు క్షమించ బడుటకు. అంతకు ముందుగానే యేసు తన శిష్యులనిట్లు హెచ్చరించారు: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి; నమ్మిబాప్తిస్మము పొందిన వాడు రక్షింప బడును, నమ్మని వానికి శిక్షవిధించబడును" (మార్కు 16:15-16). విశ్వాసము, బాప్తిస్మము కూడ రక్షణకు అవుసరమని యేసు చెప్పారు. బాప్తిస్మము ద్వారా ఒకడు క్రీస్తులో ప్రవేశించును గనుక దాని ప్రాముఖ్యతను మనము గ్రహించుకోవచ్చును. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తునుధరించు కొనియున్నారని" పౌలు చెప్పెను (గలతీ 3:27).

క్రీస్తులో మాత్రమే రక్షణ యున్నది. "నేనే మార్గమును, సత్యము ను జీవమును. నాద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు". నిత్యమైన మహిమతో కూడ క్రీస్తు యేసునందలి రక్షణ పొందవలెనని నేనువారి కొరకు సమస్తము ఓర్చు కొనుచున్నానని పౌలు చెప్పాడు (2తిమో 2:10). క్రీస్తులో మాత్రమే రక్షణ యున్నందున, ఒకడు క్రీస్తులో యుండుట ప్రాముఖ్యము. అలాగే, ఒకడు క్రీస్తులో యుంటే నిజముగా రక్షింపబడినట్లు తెలిసికొనగలడు !

- బిల్లీ బ్లేండ్

**మీరు సత్యవాక్కు పాలు చందా చెల్లించారా? లేదా ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక కొనసాగించుకోనండి. క్రొత్తవారిని చేర్పించండి.**

**- ఎడిటర్**

# ఆశ్చర్యకరుడైన క్రీస్తు
## (Christ is Amazing)

యేసుప్రభువు ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. ఆయన బాలుడుగా యున్నప్పుడే యోసేపును ఆయన తల్లియు ఆయనను గూర్చి చెప్పబడిన మాటలను విని ఆశ్చర్యపడిరి (లూకా 2:23).

ఆయన 12 ఏండ్లవాడైనప్పుడు దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి ప్రశ్నలు వేయుటయు. జవాబులు చెప్పుటయు చూచి, వినిన వారందరు ఆయన ప్రజ్ఞకు విస్మయ మొందిరి (లూకా 2:48).

ఆయన తన స్వగ్రామమందున్న సమాజమందిరములో యున్నవారందరు ఆయన నోటనుండి వచ్చిన దయ గల మాటలకు ఆశ్చర్యపడిరి (లూకా 4:22).

యేసు దేవాలయములో బోధించు చుండగా యూదులు అందుకు ఆశ్చర్య పడి, చదువుకొనని ఇతనికి ఈపాండిత్య మెట్లు వచ్చెనని చెప్పుకొనిరి (యోహాను 7:15).

యేసు రూపాంతరము పొందిన ప్పుడాయనతోయున్న శిష్యులు మిగుల భయపడి విభ్రాంతి నొందిరి (మార్కు 9:2–8). ఆయన చేయుచున్నబోధను విన్న వారును, జనసమూహమంత యును మిగుల విభ్రాంతి నొంది ఆయనకు వందనము చేసిరి (మార్కు 9:14–15, మత్తయి 12:23; యోహాను 7:21).

యేసు వలన "మూగ వారు మాటలాడుటయును, అంగహీనులు బాగుపడుటయును, కుంటివారు నడుచుటయును, గ్రుడ్డివారు చూచుట యును జనసమూహము చూచి ఆశ్చర్యపడి ఇశ్రాయేలుదేవుని మహిమ పరచిరి" (మత్తయి 15:31).

యేసుప్రభువు ఒక అంజూరపు చెట్టును శపించగా తక్షణమే ఆ అంజూరపు చెట్టుఎండిపోయెను. శిష్యులది చూచి ఆశ్చర్యపడి అంజూర పు చెట్టు ఎంతత్వరగా ఎండిపోయెనని చెప్పుకొనిరి (మత్తయి 21:19–20).

ఆయన ఒక సమరయస్త్రీతో సంభాషించుట చూచి శిష్యులు ఆశ్చర్య పడిరి (యోహాను 4:27).

వారు ప్రకృతి ఆయన మాటకు లోబడుట చూచి విస్మయమొందిరి. వారు ఆశ్చర్యపడి –ఈయన ఎట్టివాడో, ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి (మత్తయి

8:27).

ఆయన బోధవిన్నవారు "అందరును విస్మయమొంది. ఇదే మిటో ? యిది క్రొత్తబోధగా యున్నదే"యని ఆశ్చర్య పడిరి (మార్కు 1:27).

పునరుత్థానుడైన ఆయన శరీరమును చూచి శిష్యులు ఆశ్చర్యముతో భయాక్రాంతులైరి (లూకా 24:36-41).

ఆయన శత్రువులు ఆయన మాటలు విని ఆశ్చర్యపడిరి (మత్త 22:22).

రోమా గవర్నరయిన పిలాతు ఆయన ఒక్కమాటయైనను పలుక కుండుట చూచి మిక్కిలి ఆశ్చర్యపడెను (మత్తయి 27:14).

ఆయనను శిలువ వేసిన వారు నయితము జరిగినది చూచి, "ఈమనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి" దేవునిమహిమపరచిరి (లూకా 23:47).

## తుఫానులను దేవుడు పంపెనా ?
## (Did God Send the Storms?)

ఏదైనా మంచి జరిగితే అది మనవలననే కలిగినదని మనం గొప్ప చెప్పుకొంటాము. అది వింతగానే యున్నది. వాతావరణం కొన్ని రోజులు మంచిగా యుంటే దానికి మేముబాధ్యుల మని వాతవరణ శాఖవారు చెప్పు కొంటారు. అయితే తుఫానులు, గాలి దుమ్ములు మా వలననే కల్గినవని వారెన్నడు చెప్పుకొనరు. ఏదైనా తుఫానుల వలన గాలి వానలవలన కలిగిన వినాశము దేవుని వలననే కలిగినదని సాధారణంగా మనం చెప్పుకొంటాము. "ఈతుఫానును దేవుడు మన కెందుకు పంపించారు? ఆయనకుమనపై ఎందుకైనా కోపమువచ్చినదా?" యని బాధితులు తరుచుప్రశ్నించుకొంటారు.

నిశ్చయముగా దేవుడు తుఫానులను పంపించేశక్తిగలవారు. నోవహుకాలమునాటి పాప ప్రపంచాన్ని నాశనం చేయుటకు గాను దేవుడు జలప్రళయమును పంపించారు. మోషే యొక్కనాయకత్వము పై తిరుగుబాటు చేసిన కోరహును మ్రింగి వేయునట్లు ఆయన భూకంపమును కలుగజేసారు. సొదొమగొమొఱ్ఱాల యొక్క ఘోర దుష్టత్వమును ఇక భరించలేక దేవుడు ఆపట్టణములను అగ్నిగంధ కములతో నాశనం చేసారు.

ప్రజలపై తుఫానులను పంపడానికి ఒక్కోసారి దేవుడు సాతానుకు అనుమతిని అప్పుడప్పుడు యిస్తారని కూడ మనం ఎరుగుదుము. యోబు

గ్రంధములో యోబు యొక్క పదిమంది కుమారులను నాశనంచేయుటకు, వారిపైకి తుఫానుపంపుటకు దేవుడు సాతానుకు అనుమతినిచ్చారని మనం ఎరుగుదుము.

అయితే నిజానికి, దేవుని యొక్క హస్తము నేరుగా లేకుండా ప్రకృతి సిద్ధముగా అనేక సంగతులు ఈ లోకంలో జరుగుచున్నవి. చెడ్డవారికి మంచివారికి తుఫానులు సంభవిస్తాయి. వాటివలన వ్యాపారస్థలములు, ఇండ్లు, సంఘ ఆలయాలు కూడ కూలిపోతాయి. అది దేవుని తీర్పువలన గాక, లోకం పాపముతో నిండియున్నందున ప్రకృతియొక్క పనియై యుండును.

ప్రకృతి వలన గొప్ప విపత్తుసంభవించినను, దేవుడు కీడునుండి మేలును కలుగజేయగలడని మనం మరచిపోరాదు. దేవుని ప్రేమించువారికి, అయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగునని కూడ అయన మనకు వాగ్దానము చేసారు (రోమా 8:28). తుఫాను మంచిది కాదు గాని దాని నుండి అయన మనకు మంచిని కలుగజేయగలరు. తుఫాను బాధితుల వలన యితరుల హృదయాలు కదిలించబడ్డాయి. తుఫాను వలన కలిగిన నాశనమునుబట్టి ఈలోకంలో మనజీవనం ఎంత సున్నితమైనదో కూడ మనంగ్రహించుకోగలము. మన జీవనం నిజంగా అంతలో కనబడి అంతలోనే మాయమై పోవునట్టి అవిరి వంటిదే.

మనం పరలోకమునకు చేరుకొని ఈలోకవిషాదములనుండి దూరముకాగలము. అది ఆత్మయొక్క నివాసస్థానము. అక్కడ మరణం వుండదు, దుఃఖమువుండదు, వినాశము విపత్తులు అక్కడ వుండవు. అక్కడ చేరుకొనుటకు అనుదినం జీవించెదము గాక !

– లియోన్ బార్న్స్

## సంఘము రక్షణ
## (The Church and Salvation)

మానవుని రక్షణే బైబిలు యొక్క ముఖ్యాంశమై యున్నది. అది ఎందువలన? "నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? అనే ప్రశ్న అలనాడె ప్పుడో అడుగబడెను (కీర్తన 8:4).

ఈప్రశ్న నిరతము నిలిచియున్న ఒక సవాలు. పరలోక వాస్తవము. అందు వలన అతనికి దేవుడు ఒక రక్షకుని, సువార్తను, సంఘమును అనుగ్రహించి యున్నారు. మానవుల రక్షకుడే యేసుక్రీస్తు.

సువార్త రక్షించుటకు దేవుని

శక్తియైయున్నది. దేవుని ప్రణాళికలో అది అత్యంత ప్రాముఖ్యమైనది. సంఘము కూడ అయనదే. అది విమోచింబడినవారితో సమకూడియున్నది. యేసు తన సంఘము ను స్వరక్తమిచ్చికొన్నారు (అపొ.కా. 20:28).

దేవుని యొక్క నిత్యప్రేమలో, ప్రణాళికలో మానవుని రక్షణ స్థిరముగా నిలిచి యున్నది. తదుపరి యేసుక్రీస్తు యొక్క సంఘము కూడా స్థిరముగా ఆయన ప్రేమ, ప్రణాళికలలో స్థిరముగా నిలిచియున్నది. దేవుని రక్షణ ప్రణాళికలో సంఘము యొక్క ప్రాముఖ్య పాత్రనుగూర్చి ఎఫెసీ పత్రికలో తెలియజేయబడి యున్నది.

సంఘముద్వారా దేవుని యొక్క నానావిధజ్ఞానము తెలియజేయబడవలెను.

విమోచింపబడిన సంఘమునకే క్రీస్తు శిరస్సయి యున్నారు.

ఈ రీతిగా దేవుడు, ఆయన సంకల్పము మహిమపరచబడును (ఎఫెసీ 3:10,11, 3:21).క్రీస్తుయొక్క ప్రేమ, క్రీస్తు యొక్క మరణము కూడ సంఘము నిమిత్తమై ఉద్దేశించబడెను (ఎఫెసీ 5:25). విమోచిం పబడిన వారందరు ఆ శరీరము లో నీతి మంతులుగా తీర్చబడుదురు (ఎఫెసీ 2:15).సంఘమే క్రీస్తుయొక్క ఏకైక శరీరము (ఎఫెసీ 4:4-6).

సంఘమును అర్థము చేసికొన కుండా ఒకడు క్రీస్తుయొక్క గతకాల పనిని, ప్రస్తుత కాలపనిని అర్థము చేసికొనలేడు ఏలయనగా సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు ఆయనే దాని రక్షకుడు (ఎఫెసీ 1:22,23, 5:23).

అయితే చాలమందికి సంఘము ను గూర్చిన బైబిలు జ్ఞానము లేదు, అది విచారకరం. సంఘమనగా ప్రజలు, ఒక గుడికాదు. సంఘము ద్వారానే ప్రజలు ఒండొరులతోను దేవునితోను విశ్వాసులు సహవాసము కలిగియుందురు. దానిలో దేవుని ప్రజలు నిరీక్షణ, ప్రేమ, శాంతినను భవింతురు. దానిలోనే సువార్త వ్యాప్తిని, పరిచర్యకు దేవుని సంకల్ప మున్నది. తన ప్రజల ద్వారా తప్ప వేరేవిధంగా సువార్తప్రకటించే ప్లాను దేవునికి లేదు, రక్షింపబడినవారందరినీ ఆయన వానితో చేర్చును (1కొరి 10:16-17; అపొ.కా. 2:47, 2 కొరి 5:17-21). సంఘము రక్షణ మిళితము చేయబడియున్నవి. దేవుని మహిమ తెచ్చుటకే సంఘమున్నది (ఎఫెసీ 3:20,21). - రాన్ బ్రాయన్ట్

# సంక్షిప్త వార్తలు

2013 నవంబరు 6,7,8 తేదీలలో కాకినాడ సత్యవాణి-క్రీస్తుసంఘ ఆవరణలో గొప్ప బైబిలు లెక్చరర్షిప్ నిర్వహించబడెను.ఆ కూటములకు ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల నుండియు,ఒరిస్సా రాష్ట్రమునుండియు వందలాది సోదర సోదరీలు హాజరైరి. సోదరులు జిమ్‌కెల్లీ, రోజర్‌రైట్, రాడ్నీమిల్స్ మరియు జెఫ్ తేచర్ గార్లు వాక్యోపదేశము గావించిరి. దేవుని గ్రంధము నుండి గంభీరమైన వర్తమానములనందించిరి. సోదరులు జాషువా గూటం, రిక్కీ గూటం, ఆర్.సి. హెచ్.సద్గుణరావు గార్లు తర్జుమా చేయుటలో సహకరించిరి.

పైనుదరించిన లెక్చరర్షిప్‌ను అర్గనైజ్ చేయుటలో రిక్కీగూటం గారు ఎంతగానో కృషి సల్పిరి. హాజరైనవారందరికి మంచి భోజన వసతులు ఉచితముగా కల్పించబడెను. తెలంగాణ నుండియు, ఒరిస్సా నుండియు వచ్చిన సోదరులకు ప్రత్యేక వసతులు కల్పించబడెను.

సోదరులు రోజర్‌రైట్ గారు పరిశుద్ధాత్మను గూర్చి చేసిన ప్రసంగముల వలన ప్రజలు గొప్ప సత్యములను నేర్చుకొనగలిగిరి. పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నారని, ఆయన తండ్రియైన దేవుడు కుమారుడైన దేవునితో సమానుడని రైట్ గారు లేఖనముల నుండి సవివరముగా భోధించిరి. మరియు పరిశుద్ధాత్ముడు ఒకప్పుడు నానావిధములుగా అద్భుతరీతిగా పని చేసినను, తన సేవకులకు అద్భుతవరముల నిచ్చి యున్నను క్రొత్త నిబంధన సంపూర్తిగా లిఖింపబడిన తరువాత ఆయద్భుత వరములన్నియు ఆగిపోయెనని సోదరులు బోధించిరి. అన్య భాషలతో మాటలాడుట, రోగులను స్వస్థపరచుట మొదలగు కార్యములు ఆయన మొదటి శతాబ్దపు సంఘము ద్వారా జరిగించినను పరిపూర్ణమైన గ్రంధము ద్వారా పరిశుద్ధాత్ముడు ఇప్పుడు పని చేయుచున్నారు.

బైబిలు లెక్చరర్షిప్ కాలమంతటిలో ఒరిస్సా నుండి 11మంది , తెలంగాణా నుండి 5గురు, కాకినాడ నుండి నలుగురు మొత్తం 20 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. కూటముల ముగింపయ్యేసరికి కాకినాడ క్రీస్తు సంఘము మొత్తం 4500 భోజనములు ఉచితముగా సరఫరా చేసిరి. మొత్తము ఖర్చంతయు స్థానిక సంఘమే భరించెను దేవునికి మహిమ కలిగెను.

# మీకొకగొప్పసదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500/- రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే మాకు M.O. పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిల్‌విద్యార్థులకు, బోధకులకు, తర్భీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O.పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.

**Satya Vani**

#7-9-35, Sambamurth Street,

Kakinada - 533 004. Ph: 0884 - 2363722

RNI Regd. No. 69973/98

Postal Regd. No. AP-VM/KD/02/2012-2014

To

From:

SATYA VAKKU

P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 004